# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్ 2
# మాదిరి ప్రశ్నాపత్రం

సమయం : 2 1/2 గం॥

విద్యార్థి పేరు: .............................

విషయం : సామాన్యశాస్త్రం

రోల్ నెంబర్ : ............................... .

తరగతి : 6వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర I | వి.ప్ర II | వి.ప్ర III | వి.ప్ర IV | వి.ప్ర V | వి.ప్ర VI | వి.ప్ర VII | సబ్జెక్టు గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 5 | 3 | 2 | 2 | 2 | 3 | 3 | |
| గ్రేడు | | | | | | | | |

---

1. విషయావగాహన

1. మేఘాలు ఎలా ఏర్పడతాయి?
2. క్రింది దుస్తులను సహజ, కృత్రిమ వస్త్రాలుగా వర్గీకరించండి?
   ధోవతి, వెంకటగిరి చీర, జీన్ ప్యాంట్, గొడుగు గుడ్డ, దుప్పటి, నీవు ధరించిన చొక్కా, రెయిన్ కోటు, గోనెసంచి.

| సహజ వస్త్రాలు | కృత్రిమ వస్త్రాలు |
|---|---|
| | |
| | |
| | |

3. కాండము మొక్కకు ఏ విధంగా ఉపయోగపడుతుంది?
4. మంచుగడ్డ నీరుగా మారడం తాత్కాలిక మార్పా లేదా శాశ్వత మార్పా? వివరించండి?
5. ఎ) రక్తాన్ని పీల్చడానికి జలగ నోటిలో --------- అనే ప్రత్యేక అవయవాలు ఉంటాయి.
   బి) క్రిందివానిలో మాంసాహార జంతువు ( )
   1) నక్క 2) ఆవు 3) మేక 4) గేదె
   సి) మొక్కలను, జంతువులను ఆహారంగా తీసుకునే జంతువులను ----- అంటారు.
   డి) చీమలు హనీడ్యూ అనే పదార్థం కోసం --------- అనే ఒక రకమైన కీటకాలను పెంచుతాయి.

## 2. ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం

6. నేనొక సజీవిని. నాకు నాలుగు కాళ్ళుంటాయి. నేను నీటిలోను, నేలమీద కూడా నివసించగలను. నేనెవరినో చెప్పుకోండి? నా ఆవాసంలో ఇంకా ఎవరెవరు ఉంటారో ఊహించి రాయండి?

7. మీరు దుకాణంలో బట్టలు కొనడానికి వెళ్ళినపుడు దుకాణ దారుని బట్టల గురించి ఏమని ప్రశ్నిస్తావో రాయండి.

8. వడ్రంగి, కర్రతో కుర్చీని తయారు చేశాడు. కర్రలో జరిగిన మార్పు ఎటువంటిదో ఊహించి రాయండి?

## 3. ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు

9. స్వేదన జలం తయారు చేసే ప్రయోగాన్ని మీ తరగతి గదిలో ఎలా నిర్వహించారో వివరించండి?

10. మేకును అయస్కాంతంగా మార్చే ప్రయోగ విధానాన్ని వివరించండి?

## 4. సమాచార సేకరణ - ప్రాజెక్టు పనులు

11. క్రింది పట్టికను పరిశీలించి ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానము రాయండ?

| ప్రదేశం | నెల | ఉష్ణోగ్రత | | వర్షపాతం | సూర్యోదయం | సూర్యాస్తమయం |
|---|---|---|---|---|---|---|
| | | కనిష్ట | గరిష్ట | | | |
| రెంటచింతల | జనవరి | $21^0C$ | $27^0C$ | 2.41 మి.మీ | 6.50 | 17.12 |
| | ఏప్రిల్ | $33^0C$ | $47^0C$ | 0.01 మి.మీ | 6.11 | 17.47 |
| | ఆగస్టు | $24^0C$ | $34^0C$ | 39.12 మి.మీ | 6.37 | 17.31 |

ఎ) ఏ నెలలో అత్యధిక వర్షపాతం నమోదయింది?

బి) ఆగస్టు నెల ఏ ఋతువు? నీ సమాధానాన్ని ఎలా సమర్ధిస్తావు?

సి) ఏ నెలలో ఒక రోజు పగటి సమయం తక్కువగా ఉంది? కారణం వివరించండి?

డి) జనవరి నుండి ఆగస్టు నెలల మధ్య ఏ ఏ మార్పులు గుర్తిస్తావు?

12. మీ ఊరిలో పెరిగే కొన్ని మొక్కల పేర్లు జాబితా తయారుచేయండి. ఏ మొక్కలోని ఏ భాగాన్ని ఆహారంగా ఉపయోగిస్తామో రాయండి?

## 5. బొమ్మలు గీయడం - నమూనాలు తయారుచేయడం

13. మనం నిత్య జీవితంలో ఉపయోగించే వస్తువులలో చెక్కతో తయారయిన రెండు వస్తువుల బొమ్మలు గీయండి?
14. మొక్క యొక్క పటము గీచి భాగాలను గుర్తించండి?

## 6. సౌందర్యాత్మక స్పృహ - ప్రశంస - విలువలు

15. అనేక టన్నుల ఇనుముతో తయారు చేసినప్పటికీ ఓడ నీటిపై తేలుతుంది కదా! దీని తయారీకి కావలిసిన శాస్త్రీయ జ్ఞానం అందించిన శాస్త్రజ్ఞుల గురించి నీవేమి అనుకుంటున్నావు
16. పచ్చని ఆకులతో, అందమైన పూలతో ఆరోగ్యంగా ఎదుగుతున్న మొక్కలను చూస్తే నీకేమనిపిస్తుంది?
17. పత్తి పొలంనుండి నీవు వేసుకున్న దుస్తులదాకా ఎందరో పనిచేసి ఉంటారు. వారి శ్రమను నీవు ఎలా ప్రశంసిస్తావు?

## 7. జీవ వైవిధ్యం పట్ల సున్నితత్వం - నిత్యజీవిత అన్వయం

18. మనం చెక్కతో తయారయిన అనేక వస్తువులను వాడుతున్నాము కదా! ఇలా చెక్కను వాడడం సరియైనదేనా? కారణం ఏమిటి? దీనికేమైనా ప్రత్యామ్నాయాలున్నాయా?
19. శ్రావణి వర్షాకాలంలో పచ్చని పంటపొలాలు, మిణుగురు, ఆరుద్ర పురుగులనుయ చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసింది. మీ గ్రామంలో లేదా పరిసరాలలో మీకు ఆశ్చర్యం, సంతోషం కలిగించే మార్పులు రాయండి.
20. వరదలు, ఉప్పెనలు వచ్చినపుడు మీరు ఏవిధంగా సహాయం చేస్తారు?

# సామాన్య శాస్త్రము – ఆరవ తరగతి

## భారత్వ పట్టిక

| సిలబస్ ; నవంబరు 2012 వరకు | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్ర.సం | పాఠం పేరు | నెల | విద్యాప్రమాణము | | | | | | | |
| | | | వి.ప్ర I | వి.ప్ర -II | వి.ప్ర -III | వి.ప్ర -IV | వి.ప్ర -V | వి.ప్ర -VI | వి.ప్ర - VII | మొత్తం |
| 1 | మన ఆహారం | జూన్ | - | - | - | 1 | - | - | - | **1** |
| 2 | అయస్కాంతంతో ఆటలు | జూలై | - | - | 1 | - | - | - | - | **1** |
| 3 | వర్షం ఎక్కడి నుండి వస్తుంది | జూలై | 1 | - | - | - | - | - | - | **1** |
| 4 | జంతువులు ఏమి తింటాయి | ఆగష్టు | 1 | - | - | - | - | - | - | **1** |
| 5 | పదార్ధాలు – వస్తువులు | ఆగష్టు | - | - | - | - | 1 | 1 | 1 | **3** |
| 6 | ఆవాసం | సెప్టెంబరు | - | 1 | - | - | - | - | - | **1** |
| 7 | పదార్ధాలను వేరుచేయడం | సెప్టెంబరు | - | - | 1 | - | - | - | - | **1** |
| 8 | దారాలనుండి దుస్తులదాకా | అక్టోబరు | 1 | 1 | - | - | - | 1 | - | **3** |
| 9 | మొక్కలు- భాగాలు, విధులు | నవంబరు | 1 | - | - | - | 1 | 1 | - | **3** |
| 10 | మనచుట్టూ జరిగే మార్పులు | నవంబరు | 1 | 1 | - | 1 | - | - | 1 | **4** |
| 11 | నీరు మన జీవనాధారం | డిశంబరు | - | - | - | 1 | - | - | - | **1** |
| **Total** | | | **5** | **3** | **2** | **3** | **2** | **3** | **2** | **20** |